సమసమాజ నిర్మాణంలో టీచర్లే కీలకం


మండలస్థాయి ఉత్తమ టీచర్లను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నగరి: అధిరోహించే శిఖరమేదైనా దానికి పునాది వేసింది గురువే అవుతారని ఎంఈఓ శ్రీదేవి అన్నారు. గురువారం స్థానిక పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నవారిని సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవసమాజ నిర్మాణంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. రంగం ఏదైనా సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉన్నవారందరికీ పునాది గురువులే అన్నారు. కార్యక్రమంలో సీఐ మహేశ్వర్, ఎంఈఓ నమశ్శివాయం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో...

గురువు గుణగణాలు విద్యార్థుల ద్వారా సమాజంలో ప్రతిబింబిస్తాయని, గురువుల వ్యక్తిత్వం ఉన్నతంగా ఉండాలని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా, కళాశాలలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అధ్యాపక వృత్తిని ఉన్నతంగా భావించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ భాస్కర రాజు, కళాశాల ఐక్యూ కోఆర్డినేటర్ ఇందిరా ప్రియదర్శిని, అకడమిక్ కో-ఆర్డినేటర్ మహేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయపురంలో...

విజయపురం: మండల కేంద్రం ఎంఆర్సీ భవనంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఎంఈవో హరిప్రసాద్ అధ్యక్షతన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఎంఈవో ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ వారి జీవితంలో గురువారం చాలా అవసరమని, ఏమి ఆశించకుండా విద్య నేర్పేది కేవలం ఒక్క ఉపాధ్యాయుడేనని తెలిపారు. ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వంశీకృష్ణతోపాటు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.

కార్వేటినగరం: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడి స్థానం అత్యున్నత మైనదని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు, సమాజం అనే దేవాలయానికి నిజమైన రక్షకుడు ఉపాధ్యాయుడు అని తెలిపారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనంజయరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక హిందూ ముస్లిం కల్యాణ మండపంలో ఉపాధ్యాయులు టీచర్స్ డే ఘనంగా జరుపుకున్నారు.

గురుతర బాధ్యత గురువులదే..

పుత్తూరు: విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే గురుతర బాధ్యత గురువులదేనని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. మండల విద్యా శాఖ కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుని ప్రాత ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేసేది గురువులేనని అన్నారు. పలువురు ఉపాధ్యాయులను ఘనంగా


ఉత్తమ ఉపాధ్యాయులతో ఎంఈఓలు

సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు తిరుమలరాజు, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నింద్ర: భావితరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని ఎంపీపీ దీప అన్నారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. 16 మంది ఉపాధ్యాయులకు మండల స్థాయి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణ, ఎంఈఓ వసుమతి, శ్రీధర్‌రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని అభివర్ణించారు. అనంతరం అధ్యాపకులను శాలువులతో ఘనంగా సన్మానించారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గురువారం వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు సర్వేపల్లే రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు మహేశ్వరరావు, దామోదరం, తహసీల్దార్ రమేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా చవటగుంటలోని డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాతగుంట జెడ్పీ హైస్కూల్‌లో స్థానిక సర్పంచ్ భువనేశ్వరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరించారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపల్


విజయపురం: ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయులురెడ్డి


సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి

పాలసముద్రంలో..

పాలసముద్రం : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎమ్మార్సీలో ఎంఈఓలు రాజేంద్రప్రసాద్, గిరిజ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బీమనేని చిట్టిబాబు నాయుడు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మన దేశానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. అనంతరం జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు కోదండయ్య, జమునారాణిని ఘనంగా సన్మానించారు. అలాగే మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు స్వామిరాజు, ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.


ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


వెదురుకుప్పం: చవటగుంట డిగ్రీ కళాశాలలో..


జిల్లాస్థాయి ఉత్తమ టీచర్లకు సన్మానం

ఉత్తమ గురువులకు అవార్డులు


శ్రీనివాసులు, విజయపురం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో ఉత్తమ గురువులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, నగర మేయర్ అముద, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు.


సుజాత


నాదముని


షణ్ముగం


వంశీకృష్ణ


జయశంకర్

గంగాధరనెల్లూరు నియోజకవర్గం


మురళీకృష్ణ


సునీత


జ్యోతి


వరదయ్య


గోవిందయ్య


మాలిక్ మోయినుద్దీన్


రాబర్ట్ జయశీలన్


కోదండయ్య


జమునారాణి

పరికరాల ఏర్పాటు


పైపులైన్‌కు క్లోరినేటెడ్ వాటర్‌సప్‌లై పరికరాలు అమర్చుతున్న అధికారులు

పాలసముద్రం : ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇన్‌లైన్ క్లోరినేషన్ వాటర్‌లైన్ చేస్తున్నామని సర్పంచ్ అయ్యప్ప, పంచాయతీ కార్యదర్శి ధరణి ప్రసాద్ తెలిపారు. గురువారం ప్రభుత్వం పాలసముద్రం గ్రామానికి తాగునీటి కోసం ఏర్పాటు చేసిన బోరుమోటారు పైప్‌లైన్‌కు క్లోరినేటెడ్ వాటర్‌సప్‌లై చేయడానికి పరికరాలను అమర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామానికి బోరు మోటారు నుంచి వెళ్తున్న పైపులైన్‌కు క్లోరినేటెడ్ వాటర్ సప్‌లై పరికరాలు అమర్చుతామని తెలిపారు. తద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ అక్షయ్ పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు


గరుడవాహనంపై రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీకృష్ణుడి చిత్రపటం ఊరేగింపు

పెనుమూరు(కార్వేటినగరం) : మండల పరిధిలోని గుడ్యానంపల్లె పంచాయతీ, కొటార్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ కృష్ణుడి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి గరుడవాహనంపై కొలువు దీర్చి పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ దొరస్వామియాదవ్ ఉభయదారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి చక్రవర్తినాయుడు, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు కారేటి గోవిందరెడ్డి, ఎన్‌హెచ్ఆర్‌సీ జాతీయ ముఖ్యకార్యదర్శి బుల్లెట్ రవికుమార్, నియోజకవర్గ కాపునాడు కన్వీనర్ వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటరెడ్డి

నగరి: చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆర్డీవో వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని వెలుగు కార్యాలయంలో ఆయన స్థానిక అధికారులతో కలిసి వినాయక ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించే కమిటీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసేటప్పుడు విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాలకు అనుమతులు ఇస్తామని, సులభతరం చేయడానికి ప్రత్యేక పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను తెలియజేశారు. సీఐ మహేశ్వర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలను ప్రతిష్టించే రోజు నుంచి నిమజ్జనం చేసేంతవరకు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత కమిటీలదేనన్నారు. ప్రతి నిర్వాహకుడు తమ విగ్రహ నిమజ్జనం తేదీని తెలుపుతూ ఆరోజే తప్పనిసరిగా నిమజ్జనం చేయాలని స్పష్టం చేశారు. వినాయక విగ్రహం ఏర్పాటు స్థలం, చిరునామా, గణేష్ మండపం ఎత్తు వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అధిక సౌండ్ ఉండరాదని, రాత్రిపూట గణేష్ మండపాల వద్ద వలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద ఇసుక బస్తాలు నీటి బకెట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంటి వద్ద ఏర్పాటు చేసుకునే చిన్న విగ్రహాలకు అనుమతులు అవసరం లేదని వీధుల్లో ఏర్పాటు చేసే విగ్రహాలకే అనుమతులు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో లీలా మాధవి, రూరల్ సీఐ భాస్కర్, ఉత్సవ కమిటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నియోజవర్గానికి నిధులు మంజూరు

గంగాధరనెల్లూరు: నియోజకవర్గానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 210 సీసీ రోడ్ల పనులకు గానూ రూ.11.90 కోట్ల నిధులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ డీఈ ఆనంద రెడ్డి తెలిపారు. పంచాయతీరాజ్ డీఈ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామసభల్లో నివేదికల ఆధారంగా ఆరు మండలాల్లో గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు త్వరలోనే జరుగుతుందని చెప్పారు.

సీపీఎస్ రద్దుకు కృషి చేస్తా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్

శ్రీరంగరాజపురం: ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న సీపీఎస్ రద్దుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన టీచర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశానికి మూల స్తంభాలన్నారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది వారే అన్నారు. నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణను పాఠశాల దశలోనే విద్యార్థులకు నేర్పించాలన్నారు. వెదురుకుప్పం మండలం సోక్రటీసు పాఠశాల యాజమాన్యం విజయవాడ వరద బాధితులకు రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యేకు అందించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గంగాధరనెల్లూరు జనసేన ఇన్‌చార్జ్ యుగంధర్ పొన్న, మండల టీడీపీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, ఎంఈఓలు అరుణాచలంరెడ్డి, సబర్మతి, తహసీల్దార్ అమర్‌నాథ్, ఏఓ కృష్ణయ్య, ఎస్ఐ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి


మాట్లాడుతున్న తహసీల్దార్ భగవతి

కార్వేటినగరం: వినాయక చవతి వేడుకలకు అనుమతులు తప్పసరిగా తీసుకోవాలని తహసీల్దార్ భగవతి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో పోలీసులు, చవతి వేడుకల నిర్వాహక కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చవితి వేడుకలకు నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో చవితి జరుపుకోవాలన్నారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమలో ఏఎస్ఐ మునికృష్ణ, వీఆర్ఓలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇల్లత్తూరులో పారిశుధ్య పనులు


ఓవర్ ట్యాంక్ వద్ద పిచ్చి మొక్కల తొలగింపు

విజయపురం: మండలంలోని ఇల్లత్తూరు పంచాయతీలో గురువారం ఈఓపీఆర్డీ సురేంద్ర కుమార్, సర్పంచ్ దీపిక పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు, పేడదిబ్బలను తొలగించారు. మురుగు కాలువలో పూడికతీత పనులు చేపట్టారు. ఓవర్ ట్యాంక్ చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించి, పైపులైన్ మరమ్మతులు చేపట్టారు. మురుగునీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి రోజు ఇంటిలో పారవేసిన పొడి, తడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులు వచ్చినప్పుడు వారితో అందించాలన్నారు.

దేశమ్మ హుండీ ఆదాయం రూ.9.66 లక్షలు


కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

నగరి: నేత్ర ప్రదాయిని దేశమ్మ దేవత హుండీ కానుకలను ఆలయ అధికారుల సమక్షంలో లెక్కించారు. మూడు నెలలుగా వచ్చిన కానుకల లెక్కింపులో నోట్ల రూపంలో రూ. 8,44,976, చిల్లర రూపంలో రూ.1,21.568 చొప్పున రాగా మొత్తం ఆదాయం రూ. 9,66,544 ఉన్నట్లు ఆలయ ఈఓ రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, ఉత్సవ కమిటీ సభ్యులు మురళీ, మదన్ కుమార్, వెంకటాచలం చౌదరి, ఆలయ అర్చకులు నీలకంఠం, చెంచయ్య పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే చర్యలు


మాట్లాడుతున్న ఏపీడీ శోభన్‌బాబు

విజయపురం: ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఏపీడీ శోభన్ బాబు అన్నారు. గురువారం బూచివానత్తం సచివాలయ పరిధిలో ఎంపీడీవో చంద్రమౌళి అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి 100 రోజులు పని కల్పించాలని, పనికి వచ్చిన వారికే హాజరు వేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఉపాధి హామీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేటట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బబిత, పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ, బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దామోదర్‌రెడ్డికి సన్మానం


దామోదర రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

గంగాధర నెల్లూరు: మండల పరిధిలోని కడపగుంట గ్రామంలో సుమారు 40 ఏళ్ల పాటు ఉపాధ్యాయుడిగా మూడు తరాలకు విద్యను అందించిన విశ్రాంత ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డిని టీచర్స్ డే సందర్భంగా గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ బిల్డర్ సుబ్రహ్మణ్యం నాయుడు, ఇస్రో ఇంజినీర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, డిప్యూటీ ట్యాక్స్ కమిషనర్ మునస్వామితో పాటు స్థానిక సర్పంచ్ బుజ్జి మణితో పాటు గ్రామస్తులు దామోదర్ రెడ్డిని దుశ్శాలువ కప్పి పూలమాల వేసి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 ఏళ్ల పాటు గ్రామంలో ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన గొప్ప గురువు దామోదర్ రెడ్డి అని కొనియాడారు.

నగరి ఆర్టీవోగా శివకుమార్



నగరి: ఆర్టీవోగా శివ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై పటిష్ఠ చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవర్ల లైసెన్సులపై తరచూ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. తనిఖీలు నిర్వహించే సమయంలో పొరపాట్లు కనుగొన్నా, ఆటోల్లో పరిమితికి మించి వాహనదారులను ఎక్కించినా జరిమానాలు తప్పవన్నారు. పాఠశాలలకు చెందిన వాహనాల ఫిట్‌నెస్‌ను కూడా తరచూ పరిశీలిస్తామన్నారు.